




# మనం

## మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

మంగళవారం | 12 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 9


# మాకు ఆదర్శం

## రాష్ట్రానికి మోడల్‌గా సిద్దిపేట

నాడు ఉద్యమం...

నేడు అభివృద్ధిలో హరీష్ ఫస్ట్

విద్యారంగానికి ప్రభుత్వం పెద్దపీట

దేశ రాజధానిలో కరెంటు కోతలు..

తెలంగాణలో 24 గంటల నాణ్యమైన విద్యుత్

మేము అభివృద్ధిలో పోటీ....

ప్రతిపక్షాలు తిట్లలో పోటీ

మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, హరీశ్‌రావు

# హరీష్







చిన్నకోడూరు, సెప్టెంబర్ 11, మనం న్యూస్: నాడు ఉద్యమంలో అయినా, నేడు అభివృ ద్ధిలో అయినా మాకు ఆదర్శం హరీష్‌రావేనని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొ న్నారు. రామంచ గ్రామ శివారులో నిర్మించిన శ్రీ రంగనా యక స్వామి బి ఫార్మసీ కళాశాల ప్రారంభోత్స వానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై మాట్లా డారు. కేసీఆర్ కలలుగన్న విద్యారంగం నేడు అంతకెక్కువ అభివృద్ధి జరిగిందన్నారు. ప్రత్యేక నాయకత్వ లక్షణాలున్న వ్యక్తి హరీ ష్‌రావు అని, ఎనిమిది నెలల్లో ఫార్మసీ కళాశాల పూర్తి చేయడం చారిత్రాత్మక విజయమన్నారు. ఉ ద్యమంలో హరీష్‌రావును పరిశీలిం చేవాళ్లమని, నాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏ విధంగా అయితే ముందుకు సాగాడో నేడు అ భివృద్ధిలో కూడా అదే ధీటుగా ముందుకు వెళ్తు న్నాడన్నారు. హరీష్‌రావును

స్వయం ఉపాధితో

## ఆర్థిక భరోసా

పోలీస్ కమీషనర్ శ్వేత



7 లో

## ఓటరు దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేయాలి

రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్

6 లో



# మాకు ఆదర్శం హరీష్



మొదటి పేజీ తరువాయి..

స్ఫూర్తిగా తీసుకొని మేమంతా ముందుకు సాగుతున్నామని, సీఎం కేసీఆర్ కలలను నిజం చేస్తున్న వ్యక్తి నేడు హరీష్‌రావు అన్నారు. నేడు దేశానికి తలమానికంగా తెలంగాణ రాష్ట్రమైతే, రాష్ట్రానికి మోడల్‌గా సిద్దిపేటను హరీష్‌రావు మొదటి స్థానంలో నిలిపారన్నారు. కేజీ టు పిజి విద్య మామూలు విషయం కాదని, చెప్పిన విధంగానే ఉన్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తూ వేయి గురుకులాలను ఈ తొమ్మిది సంవత్సరాలలో ఏర్పాటు చేశామన్నారు. 1450 గురుకుల జూనియర్ కళాశాలలు, 85 డిగ్రీ, ఐదు పిజి, నాలుగు లా, నాలుగు ఇంజనీరింగ్ కళాశాలలను ఏర్పాటు చేసుకున్నామంటే మామూలు విషయం కాదన్నారు. ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీల్లో 70 శాతం మంది అమ్మాయిలు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో మహిళా యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. సిద్దిపేట నియోజకవర్గ ప్రజలపైన హరీష్‌రావుకు అమితమైన ప్రేమ అని, ఈ ప్రాంత ప్రజలే తమ కుటుంబ సభ్యులని మాతో పదేపదే చెప్తుంటాడని గుర్తు చేసుకున్నారు. ప్రజా సంక్షేమం కోసమే పని చేసే హరీష్‌రావుకు బిఆర్ఎస్ పార్టీకి అండగా ఉండి ప్రజల సహకారం అందించి మరోమారు ఆశీర్వాదం ఇవ్వాలని ఆమె కోరారు.

మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ సిద్దిపేట విద్యాలయాలకు ఆలయంగా మారిందని, విద్యాక్షేత్రంగా విరాజిల్లుతుందన్నారు. గుణాత్మకమైన మార్పును తెలంగాణ రాష్ట్రం సాధించిందని, ప్రజలకు సేవ, అభివృద్ధి చేయడంలో తామే ముందున్నామంటూ నొక్కి చెప్పారు. డాక్టర్ల ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో ఉందని, నేడు 8400 ఎంబిబిఎస్ సీట్లు రాష్ట్రానికి వచ్చాయన్నారు. పల్లెలు, పట్టణాలు గణనీయంగా అభివృద్ధి చెందాయని, బెంగుళూరును మించి ఐటి ఉత్పత్తుల్లో రాష్ట్రం మొదటి స్థానంలో ఉందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అద్భుతాలు, అభివృద్ధియే జరిగిందని, 24 గంటల కరెంటు అందిస్తూ దేశానికి పవర్‌ఫుల్ రాష్ట్రంగా మారిందన్నారు. దేశ రాజధాని అయిన ఢిల్లీలో కరెంటు కోతలుంటే నిమిషం కూడా కరెంటు పోని రాష్ట్రం తెంగాణ అన్నారు. నేడు తలసరి ఆదాయం దేశంలోనే మన రాష్ట్రానికే ఎక్కువ ఉందని, మేము అభివృద్ధిలో పోటీ పడుతుంటే ప్రతిపక్షాలు తిట్లలో పోటీ పడుతున్నాయన్నారు. ఏ రంగమైనా, ఏ అభివృద్ధి అయినా అవార్డుల్లో మన రాష్ట్రమే ముందుందని, మూడు శాతం జనాభా కలిగిన తెలంగాణకు 38 అవార్డులు వచ్చాయన్నారు. రంగనాయక సాగర్ తీరాన ఫార్మసీ కళాశాలను ప్రారంభించుకోవడం సంతోషదాయకమని, ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో కాలేజీని నిర్మించుకోవడం అదృష్టమన్నారు. రాబోయే రోజుల్లో హాస్టల్‌ను కూడా ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని సొసైటీ సభ్యులకు సూచించారు. సమన్వయంతో పని చేస్తే సాధించలేనిది ఏదీ లేదని, కఠోర శ్రమతోనే ఎంతటి పనినైనా విజయవంతంగా పూర్తి చేయవచ్చన్నారు. ప్రజలకు సేవను అందించడంలో పోటీ పడుతున్నాం, అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. రాష్ట్రం సిద్ధించాక ఐటి రంగం ముందుకు సాగిందని, నాడు 3 లక్షల మంది ఉంటే, నేడు 10 లక్షల మంది ఐటి రంగంలో పని చేస్తున్నారని, పదే పదే ఐటి గురించి మాట్లాడే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు జైల్‌లో ఉన్నారన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ తరహాలో జిల్లాలలో ఎగ్జిబిషన్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నామని, మొదటగా కరీంనగర్‌లో నిర్వహించేందుకు సిద్ధమయ్యామన్నారు. ఎంతో మందికి విద్య, ఉపాధిని అందించింది ఎగ్జిబిషన్ సొసైటీ అని కొనియాడారు. విద్యాభివృద్ధి చెందితే రాష్ట్రం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని, విద్యా వ్యాప్తికి ఎగ్జిబిషన్ సొసైటీ ఎంతగానో కృషి చేస్తుందన్నారు. సొసైటీ అధ్యక్షుడిగా పని చేయడం తన అదృష్టమని, సొసైటీ ఆధ్వర్యంలో విద్యా సంస్థల ఏర్పాటుకు మరింత ముందుకు సాగుతామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కలలుగన్న స్వరాజ్యం నేడు సాకారమవుతుందని, అన్ని రంగాలలో నేడు తెలంగాణ దేశానికే దిక్సూచిలా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హరిపురి సంతోషి విక్రమాధిత్య, ఎగ్జిబిషన్ సొసైటీ ఛైర్మన్ ప్రభాశంకర్ మిశ్రా, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, జెడ్పి ఛైర్మన్ రోజా శర్మ, ఎంపిపి మాణిక్యరెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ పరమేశ్వర్, ఎంపిటిసి, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




## కొనసాగుతున్న రెవెన్యూ డివిజన్ జేఏసి రిలే నిరాహార దీక్షలు



చేర్యాల, సెప్టెంబర్ 11, మనం న్యూస్: చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ జేఏసి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. చేర్యాల పట్టణ పాత బస్టాండ్ వద్ద రిలే నిరాహార దీక్షను జేఏసి ఛైర్మన్ డా. రామగల్ల పరమేశ్వర్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ చేర్యాల ప్రాంత ప్రజల చిరకాల కోరిక, ఈ ప్రాంత అస్తితవ్వం కోసం చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూల్మిట్ట మండలాల అన్ని రాజకీయ పార్టీలు జేఏసి నాయకులు, విద్యార్థి, కార్మిక కర్షకులు, మేధావులు రెవెన్యూ డివిజన్ సాధన కోసం జరిగే రిలే నిరాహార దీక్షలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు పూర్మ ఆగంరెడ్డి, ఆముదాల మల్లారెడ్డి, అందె అశోక్, మంచాల చిరంజీవులు, కురారం బాల్‌నర్సయ్య, మాజీ ఎంపిపి మేడిశెట్టి శ్రీధర్, కౌన్సిలర్లు చెవిటి లింగం, తుమ్మలపల్లి లీల సంజీవులు, ఈరి భూమయ్య, బోయిని మల్లేశం, సిద్ధిరాం భద్రయ్య, ఐత శ్రీనివాస్, రాములు పాల్గొన్నారు.

## సనాతన ధర్మాన్ని కించపరిస్తే సహించేది లేదు

### బీజేపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి

### పట్టణంలో స్టాలిన్ దిష్టిబొమ్మ దగ్ధం

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 11, మనం న్యూస్: సనాతన ధర్మాన్ని కించపరిచే విధంగా ఎవరు మాట్లాడినా సహించేది లేదని భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి హెచ్చరించారు. సనాతన ధర్మంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ వెంటనే హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ సోమవారం పాత బస్టాండ్ సర్కిల్ వద్ద నిరసన తెలిపి స్టాలిన్ చిత్రపటాన్ని దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జై శ్రీరామ్.... భారత్ మాతా కీ జై.. అంటూ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఎవరైనా హిందూ ధర్మాన్ని కించపరుస్తూ మాట్లాడితే సహించేది లేదని మండిపడ్డారు. వేదాలకు ఆధారమైన సనాతన ధర్మాన్ని కించపరిచి మాట్లాడడం సరికాదన్నారు. రాజ్యాంగ పదవిలోని వ్యక్తి





శ్రీరాముడు, శ్రీకృష్ణుడికి వ్యతిరేకంగా మాట్లడడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. హిందువులం శ్రీరాముడి వారసులమని చెప్పుకునే కొందరు కుహానా లౌకికవాదులు స్టాలిన్ మాటలను ఎందుకు ఖండించడం లేదని వారు నిలదీశారు. హిందువులందరూ ఐకమత్యంగా ఉండి ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని నొక్కి చెప్పారు. హిందూ సమాజానికి ఎవరు అండగా ఉంటున్నారో ప్రజలు గుర్తించాలన్నారు. ఇకనైనా హిందూ సమాజం మేల్కొని సనాతన ధర్మానికి వ్యతిరేకంగా మాట్లాడుతూ కుట్రలు పన్నుతున్న వారిని తరిమికొట్టాలని శ్రీకాంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు పత్రి శ్రీనివాస్ యాదవ్, ఉపేందర్‌రావు, లక్కిరెడ్డి తిరుమల, తొడుపునూరి వెంకటేశం, కొత్తపల్లి వేణుగోపాల్, నాగిరెడ్డి విజయపాల్‌ఎరడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, శంకర్, వీరాచారి, వేణుగోపాల్, నరేష్, యాదన్‌రావు, కృష్ణ, పద్మ, సుగుణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఋతు ప్రేమపై అపోహలొద్దు

## డిపిఓ దేవికా దేవి, పర్యావరణవేత్త డా. శాంతి

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 11, మనం న్యూస్: ఋతుప్రేమపై అపోహలకు తావివ్వకుండా ఉండాలని డిపిఓ దేవికా దేవి, పర్యావరణవేత్త డా. శాంతి అన్నారు. ఋతుప్రేమ కార్యక్రమంలో భాగంగా సోమవారం సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల, కిష్టసాగర్, మిట్టపల్లి, ఎల్లుపల్లి, బొగ్గులోని బండ, వెల్కటూరు, బక్రిచెప్యాల గ్రామాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాటాల్డుతూ మహిళలకు క్లాత్ ప్యాడ్‌లు వాడడం





వలన కలిగే అనర్ధాల గురించి, కప్పులు వాడడం వల్ల కలిగే లాభాల గురించి వివరించారు. ప్రతి ఒక్కరు దీనిపై అవగాహన కలిగి ఉండాలని, వీటి ద్వారా ఎలాంటి సైడ్ ఎఫెక్ట్‌లు ఉండవని, అపోహలకు తావివ్వకుండా నిర్భయంగా, నిరభ్యంతరంగా మెన్సువల్ కప్పులు వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్‌రావు, సర్పంచ్‌లు తన్నీరు రేణుక శ్రీనివాస్, జయశ్రీ రమేష్ ఎంపిటిసి మమత యాదగిరి, ఉప సరపచ కె.కె. రావు, ఏఎన్‌ఎం పద్మ, ఏపియం చంద్రం, నాయకులు బాల్‌రంగం, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఆశా వర్కర్లకు కనీస వేతనం అందించాలి

### ఛలో హైదరాబాద్‌కు తరలిన ఆశ వర్కర్లు

దుబ్బాక టౌన్, సెప్టెంబర్ 11, మనం న్యూస్: ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని, వారికి కనీస వేతనం రూ.18 వేలు అందించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో హెల్త్ కమీషనర్ కార్యాలయం వద్ద ధర్నాకు ఆశ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి జి. భాస్కర్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఆశా వర్కర్లు ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారని, కానీ ఆశ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని విమర్శించారు. 32 రకాల రిజిస్టర్లను ప్రభుత్వమే సప్లై చేయాలని, కనీస వేతనం రూ.18 వేలు అందించాలని డిమాండ్ చేశారు. లెప్రసీ సర్వేలో వస్తున్న ఇబ్బందులను పరిష్కరించి వాలంటీర్లను ఏర్పాటు చేయాలని, ఆశాలకు సంబంధం లేని అదనపు పనులను రద్దు చేయాలని, 2021లో ఆరు నెలలు పెండింగ్‌లో ఉన్న పిఆర్‌సి వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు టౌన్ కన్వీనర్ కొంపల్లి భాస్కర్, ఆశా వర్కర్‌లు, యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మంజుల, భాగ్యలక్ష్మి, భారతి, శ్యామల, శోభ, చంద్రకళ, సంతోష, అనిత, లత, వసుంధర తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలి

### సమగ్ర సర్వే నిర్వహించి అనర్హుల పేర్లు తొలగించాలి

### డబుల్ బెడ్‌రూమ్ సాధన కమిటీ కన్వీనర్ సందబోయిన ఎల్లయ్య



గజ్వేల్, సెప్టెంబర్ 11, మనం న్యూస్: గజ్వేల్ పట్టణంలోని అర్హులందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలని, సమగ్రంగా సర్వే నిర్వహించాలని డబుల్ బెడ్‌రూమ్ ఆధన కమిటీ కన్వీనర్ సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గజ్వేల్ పట్టణంలో సమగ్రంగా సర్వే నిర్వహించి అర్హులకే డబుల్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయం ముందు సుమారు మూడు గంటల పాటు బైఠాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఇచ్చిన సర్టిఫికేట్‌లను రద్దు చేసి మొదటి ప్రాధాన్యతగా మీకే ఇస్తామని తెలిపి సమగ్రంగా సర్వే నిర్వహించకుండా సొంత ఇండ్లు, ఆస్తులు కలిగిన వారికి ప్రాధాన్యత ఇచ్చి, స్థానికంగా గుర్తింపు కార్డు లేని వారికి డబుల్ బెడ్‌రూమ్‌ల జాబితాలో పేర్లు వచ్చాయని విమర్శించారు. 30 ఏళ్ల పైబడి అద్దెకుంటూ అన్ని రకాల అర్హత ఉన్న వారి పేర్లు జాబితాలో లేవని, డబుల్ బెడ్‌రూమ్ ఎంపికలో అవినీతి జరిగిందని విమర్శించారు. గజ్వేల్ పట్టణంలో 5 వేల మందికి ఇండ్లు ఇస్తామని చెప్పి ప్రభుత్వం ఇండ్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ పేదలందరినీ మోసం చేస్తుందన్నారు. స్థానిక అధికారులు, జిల్లా కలెక్టర్ కార్యాలయం చుట్టు తిరిగినా, ప్రజాప్రతినిధులకు పేర్లు రాసి ఇచ్చినా పట్టించుకోవడం లేదని, అన్నింటికీ ఆదర్శంగా ఉందని చెబుతున్న ప్రభుత్వం పట్టణంలోని పేదలకు, అర్హులకు ఎందుకు న్యాయం చేయడం లేదని ప్రశ్నించారు. అక్కడికి వచ్చిన వైస్ ఛైర్మన్ జకీయొద్దీన్ మాట్లాడుతూ అర్హులకు న్యాయం జరిగే వరకు తనవంతు ప్రయత్నం చేస్తున్నానన్నారు. మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ సుధాకర్‌కు ఈ సందర్భంగా వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి నాయకులు నర్సింలు, పద్మ, వెంకట చారి, స్వామి, గణేష్, శివయ్య, సంపత్, మానస, లక్ష్మి, ఆయేష్, కవిత, శ్రీనివాస్, బాసయ్య తదితరులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండాలి

### మైనర్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు

### గజ్వేల్ ట్రాఫిక్ సిఐ తిరుపతి

గజ్వేల్, సెప్టెంబర్ 11, మనం న్యూస్: వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని గజ్వేల్ ట్రాఫిక్ సిఐ తిరుపతి అన్నారు. సోమవారం రోజున గజ్వేల్ పట్టణంలోని గీతాంజలి జూనియర్ కళాశాల విద్యార్థులకు మైనర్ డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ తిరుపతి మాట్లాడుతూ మైనర్ డ్రైవింగ్ చేయడం చట్టరీత్యా నేరమని, మైనర్ డ్రైవింగ్ చేసినట్లయితే అట్టి వారితోపాటు వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ట్రాఫిక్ నియమాలు అవగాహన లేకుండా డ్రైవింగ్ చేసినట్లయితే ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని, కావున తల్లిదండ్రులు మైనర్‌లకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. అదేవిధంగా వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించినట్లయితే సురక్షితంగా గమ్యానికి చేరుకోవచ్చని, అతివేగం చాలా ప్రమాదకరమన్నారు. వేగంగా వెళ్లినట్లయితే కేవలం 15 నిమిషాలు ముందుగా చేరుకుంటామని, కానీ ఆ పదిహేను నిమిషాలు ఇంటి నుండే ముందుగా బయల్దేరితే నెమ్మదిగా ప్రయాణిస్తూ రోడ్డు నియమాలు పాటిస్తూ అనుకున్న గమ్యాన్ని సురక్షితంగా చేరుకోవచ్చన్నారు. టూ వీలర్ నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు నడిపే వారు తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలని, అదేవిధంగా ప్రతి వాహనదారుడు తమ వాహన పత్రాలను ఎల్లప్పుడూ తమ వెంట ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మధుసూదన్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదర్శంగా నిలుస్తున్న ఉత్తమ ఉపాధ్యాయుడు

### ఆదర్శానికే ఆదర్శం... ఆదర్శ ఉపాధ్యాయుడు



జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 11, మనం న్యూస్: ఆదర్శ పాఠశాలలో టిజిటి తెలుగు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న వి. నరేందర్ అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా నిలిచిన విషయం విధితమే, ఉపాధ్యాయుడు తన దృష్టిని ఇతర ప్రభుత్వ పాఠశాలలపై కూడా సారించారు. మార్కుక్ మండలంలోని అంగడి కిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలకు సుమారు రూ. 20 వేల విలువైన నాలుగు బ్రాండెడ్ ఫ్యాన్‌లు, 176 మంది విద్యార్థులకు పరీక్ష అట్టలు, 35 మంది విద్యార్థులకు పెన్సిల్‌లు వితరణ చేసి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ఆదర్శ పాఠశాలల్లో అత్యుత్తమ, నాణ్యమైన విద్య లభిస్తుందని, మంచి సౌకర్యాలు, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారన్నారు. ఉన్నత అవకాశాలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నాయని, ప్రజలందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఉదయ్ భాస్కర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ దుద్దెడ రాములు, కృష్ణ, హారిక, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

## నిరవధిక సమ్మె ప్రారంభించిన అంగన్‌వాడీలు

## సెంటర్ల తాళాలు పగలగొట్టడం దారుణం

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 11, మనం న్యూస్ః తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అంగన్‌వాడి టీచర్లు హెల్పర్లను క్రమబద్ధీకరించే వరకు సమ్మె కొనసాగుతుందని అంగన్‌వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పద్మ, సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు రవి కుమార్ అన్నారు. అంగన్‌వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం సిద్దిపేటలోని మండల కార్యాలయ సమీపంలో నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం అమలు చేసి ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించి తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలన్నారు. సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు.

### అంగన్‌వాడి కేంద్రాల తాళాలు పగులగొట్టడం దారుణం

సమ్మెలో పాల్గొంటున్న అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్‌కు సంబంధించిన అంగన్‌వాడి కేంద్రాల తాళాలను పగలగొట్టి ఇతరులకు బాధ్యతలను అప్పగించేలా వ్యవహరించడం దౌర్జన్యమే అవుతుందని అంగన్‌వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పద్మ అన్నారు. సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసే హక్కు తమకుందని, పోరాటం చేసిన ప్రతి ఉద్యోగి తాళాలు పగలగొట్టి విధులను ఇతరులకు అప్పగిస్తున్నారా అని ప్రశ్నించారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా, హెచ్చరికలు లేకుండా తాళాలు పగులగొట్టడం చట్ట విరుద్ధమే అవుతుందని, దీనిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. సెంటర్ పరిధిలో పిల్లలకు ఎలాంటి ఇబ్బంది కలిగిన ప్రభుత్వం,



సంబంధిత సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

### తాళాలు పగలగొట్టిన సిబ్బంది

అంగన్‌వాడీ సమస్యలపై సమ్మెలో పాల్గొన్న అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ తమ సెంటర్లకు తాళాలు వేసుకొని వెళ్లడంతో సెంటర్ తాళాలను ఐసిడిఎస్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి అధికారులతో కలిసి పగలగొట్టారు. అంగన్‌వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ సమ్మె చేస్తున్న చోట గ్రామస్థాయి విఓఏలకు బాధ్యతలు అప్పగిస్తున్నట్లు వారు తెలిపారు.





# మేమంతా హరీష్‌రావు వెంటే




చిన్నకోడూరు, సెప్టెంబర్ 11, మనం న్యూస్ః సిద్దిపేట అభివృద్ధి ఐకాన్ హరీష్‌రావు వెంటే రెడ్డి సంఘం సభ్యులమంతా ఉంటామని చంద్లాపూర్ రెడ్డి సంఘ సభ్యులు తెలిపారు. గ్రామ రెడ్డి సంఘం ఫంక్షన్ హాల్ నిర్మాణానికి సంబంధించి 30 గుంటల స్థల ప్రొసీడింగ్ కాపీని మంత్రి క్యాంప్ కార్యాలయంలో సంఘ సభ్యులకు అందజేశారు. ఏ సహాయం అడిగినా వెంటనే స్పందించే హరీష్‌రావు కోసం పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు నకిరెడ్డి కిషన్‌రెడ్డి, ఎంపిటిసి కాసర్ల దుర్గారెడ్డి, రాయిని రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి బిసిబంధు

## పథకం అమలు పట్ల అపోహలు వద్దు

## ఏఎంసి ఛైర్మన్ చింతల జ్యోతికృష్ణ



దుబ్బాక టౌన్, సెప్టెంబర్ 11, మనం న్యూస్ః అర్హులైన ప్రతీ ఒక్కరికి బిసిబంధు పథకం ద్వారా లక్ష రూపాయల సహాయం అందుతుందని ఏఎంసి ఛైర్పర్సన్ చింతల జ్యోతి కృష్ణ అన్నారు. సోమవారం రోజున ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతో బిసి బంధు పథకాన్ని ప్రవేశపెట్టిందని, బిసిబంధు పథకం నిరంతర ప్రక్రియ అని, ప్రతి నెల అర్హులైన లబ్ధిదారులు పథకం ద్వారా లబ్ధి పొందవచ్చన్నారు. ఎమ్మెల్యే రఘునందన్‌రావు బిసిలను తప్పుదోవ పట్టించే విధంగా వ్యవహరించడం సరికాదన్నారు. ప్రతి ఒక్కరికి చేయూతనందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి దుబ్బాక నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నారని, ఈ నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి బిసిబంధు వచ్చేలా చూస్తామన్నారు. అర్హులైన బిసి లబ్ధిదారులెవ్వరూ అధైర్యపడొద్దన్నారు.

# మత్స్యకారుల చైతన్య సదస్సును జయప్రదం చేయండి



బెజ్జంకి, సెప్టెంబర్ 11, మనం న్యూస్ః మానకొండూరు నియోజకవర్గంలో ఈనెల 13వ తేదీన నిర్వహించే మత్స్యకారుల చైతన్య సదస్సును విజయవంతం చేయాలని అక్కరవేణి పోచయ్య ముదిరాజ్ అన్నారు. బెజ్జంకి మండల కేంద్రంలోని పెద్దమ్మ దేవాలయంలో సోమవారం అక్కరవేణి పోచయ్య ముదిరాజ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో జిల్లా నాయకులు పెసరు కుమారస్వామి ముదిరాజ్ మాట్లాడుతూ మానకొండూరులో నిర్వహించే మత్స్యకారుల చైతన్య సదస్సు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కరీంనగర్ జిల్లా నాయకులకు బెజ్జంకి మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాల కనకయ్య, నియోజకవర్గ ఇంచార్జ్ కీసర సదానంద, ప్రధాన కార్యదర్శి కీసర సంపత్, గౌరవ అధ్యక్షులు నెల్లి శంకర్, నాయకులు కూన మహేందర్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు బైక రాజమౌళితోపాటు తదితరులు పాల్గొన్నారు.



# మల్లన్న దేవస్థాన సఫాయి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## సఫాయి కార్మికుల పొట్టకొడితే ఉద్యమిస్తాం

## కార్మికుల సమ్మెకు సిపియం పార్టీ సంఘీభావం

## సిపియం పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి

కొమురవెల్లి, సెప్టెంబర్ 11, మనం న్యూస్ః శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థాన సఫాయి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంవత్సరం పొడవునా 62 మందికి పని కల్పించాలని సిపియం పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం రాజగోపురం ముందు సఫాయి కార్మికులు చేస్తున్న ధర్నాకు సిపియం కార్యకర్తలతో కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్ల రూపాయల ఆదాయం ఉన్న మల్లన్న ఆలయానికి 62 మంది సఫాయి కార్మికులు పని చేస్తున్నా కష్టానికి తగ్గ జీతాలు ఇచ్చేందుకు డబ్బులు లేవా అని ప్రశ్నించారు. 62 మంది కార్మికులకు 31 మందిని పనిలోకి తీసుకొని మరో 31 మందికి విశ్రాంతి కల్పించడం సరికాదన్నారు. ఒక్కరోజు ఆలయ పరిసరాలను శుభ్రం చేయకపోతే అపరిశుభ్రంగా మారుతాయని, పరిసరాలను శుభ్రపరిచే కార్మికుల పొట్ట కొట్టవద్దన్నారు. కోట్ల రూపాయల నిధులు దుర్వినియోగం చేస్తున్న ఆలయ అధికారులు కార్మికుల కష్టానికి జీతాలు సంవత్సరమంతా ఇస్తే తప్పేముందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రాంసాగర్ సర్పంచ్ తాడూరి రవిందర్, నాయకులు తాడూరి మల్లేశం, మేకల కృపాకర్, సిఐటియు మండల నాయకులు ఆరుట్ల రవిందర్, కర్రోళ్ల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు కారు డ్రైవింగ్ ఉచిత శిక్షణ: సిపి శ్వేత



సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 11, మనం న్యూస్ః గ్రామీణ ప్రాంత నిరుద్యోగులైన మహిళలకు, యువతులకు సిద్దిపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నాబార్డ్, యూనియన్ బ్యాంక్ సహకారంతో 45 రోజుల పాటు నిపుణులైన డ్రైవర్లచే ఉచిత శిక్షణ, ఉచిత భోజనం, వసతి సదుపాయం కల్పించడం జరుగుతుందని సిపి శ్వేత ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల మహిళలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. 18 సంవత్సరాల వయసు నిండి 10వ తరగతి పాస్, ఫెయిల్ అయిన వారు ఉచిత శిక్షణకు అర్హులన్నారు. శిక్షణలో పాల్గొనే వారందరికీ లెర్నింగ్ లైసెన్స్, శిక్షణ పూర్తయిన తర్వాత డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించడం జరుగుతుందన్నారు. ఈ నెల 12వ తేదీ నుండి 24వ తేదీ వరకు తమ పేర్లను నమోదు చేసుకోవాలని, మరిన్ని సందేహాలకు 87126 67380 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.





# డెవలప్‌మెంట్ హబ్‌గా సిద్దిపేట

**సొంతఖర్చులతో రూ. 5 లక్షల బీమా ఇస్తా**

**ఉపాధ్యాయుడు లేనిదే భవిష్యత్తు లేదు**

**సమాజ అభివృద్ధి ఉపాధ్యాయునితోనే**

**రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు**

సిద్దిపేట, సెప్టెంబర్ 11, మనం న్యూస్ ప్రతినిధిః భవిష్యత్ నిర్మాణ కారకులు, అజ్ఞానాన్ని పారద్రోలి జ్ఞానాన్ని అందించే ఉపాధ్యాయుడు లేనిదే సమాజ అభివృద్ధి జరగదని మంత్రి హరీష్‌రావు అన్నారు. సోమవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని పత్తి మార్కెట్ యార్డులో జిల్లా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం ఆధ్వర్యంలో జరిగిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంత ఎత్తుకు ఎదిగినా ఉపాధ్యాయులను మరువకూడదని, అన్నింటికన్నా గొప్పది విద్య అన్నారు. నేడు విద్యార్థులు తల్లిదండ్రుల కన్నా ఎక్కువ సమయం ఉపాధ్యాయుల వద్దనే గడుపుతున్నారని, ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైందన్నారు. ప్రభుత్వం ఎన్ని సౌకర్యాలు కల్పించినా సుమారు 50 శాతం మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్నారన్నారు. విద్యా నిలయంగా, విద్యాక్షేత్రంగా సిద్దిపేటను మార్చుకున్నామన్నారు. గతంలో నంది ఎల్లయ్యలాంటి నాయకులు చెప్పిన వాగ్దానాలు నేడు రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిజమయ్యాయన్నారు. ఈనెల 15న సిద్దిపేటకు బుల్లెట్ స్పీడ్‌తో రైలు వస్తుందన్నారు. ప్రైవేటు ఉపాధ్యాయులకు అండగా నా సొంతంగా రూ.5 లక్షల బీమాను అందిస్తామని తెలిపారు. అనంతరం అత్యుత్తమ ప్రతిభ చూపిన ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం తడ్కపల్లి గ్రామంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ చదువుల నిలయంగా సిద్దిపేట మారిందని, మెడికల్, అగ్రికల్చర్, వెటర్నరీ, బి ఫార్మసీ, నర్సింగ్ అన్ని కళాశాలలు అందుబాటులో ఉన్నాయన్నా



రు. 60 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు కాళేశ్వరం నీళ్లు, మెడికల్ కళాశాల ఎందుకు రాలేదని ప్రశ్నించారు. వేయి పడకల పెద్ద ఆసుపత్రి సిద్దిపేటలో ప్రారంభించుకోబోతున్నామన్నారు. రూ.300 కోట్లతో అన్ని రకాల చికిత్సలు చేసే విధంగా నిర్మిస్తున్నామన్నారు. హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో ఉన్న సేవలు సిద్దిపేటలో ప్రారంభించబోతున్నామన్నారు. గ్రామాల్లోని పిల్లలు ఇంగ్లీష్ మీడియం చదవాలనే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియాన్ని అమలు చేస్తున్నామన్నారు. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతో ఆదర్శంగా నిలుపుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు తెచ్చారని, బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని, కేసీఆర్‌ను మళ్లీ ఆశీర్వదించాలని కోరారు.

---


శ్రావణమాసంలో మల్లన్న ఆలయంలో

# ప్రత్యేక పూజలు

**ఏకాదశ రుద్రాభిషేకం, సహస్ర బిల్వార్చన అన్నపూజ**



కొమురవెల్లి, సెప్టెంబర్ 11, మనం న్యూస్ః శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో శ్రావణమాసంలో చివరి సోమవారం సందర్భంగా శ్రీ మల్లికార్జున స్వామి వారికి ఏకాదశ రుద్రాభిషేకం, సహస్ర బిల్వార్చన, అన్నపూజ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఆలూరు బాలాజీ, ఛైర్మన్, గీస బిక్షపతి, ఏఈఓలు వైరాగ్యం అంజయ్య, శ్రీనివాస్, పర్యవేక్షకులు నీల చంద్రశేఖర్, ఆలయ అర్చకులు, వీరశైవ ఆగమ పాఠశాల విద్యార్థులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

**సిఐటియు జిల్లా కోశాదికారి జి. భాస్కర్**

**నేటి నుండి అంగన్‌వాడీల నిరవధిక సమ్మె**

తొగుట, సెప్టెంబర్ 11, మనం న్యూస్ః అంగన్‌వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్న డిమాండ్‌తో తొగుట మండల కేంద్రంలో అంగన్ వాడి ఉద్యోగుల నిరవధిక సమ్మె ప్రాంభించినట్లు సిఐటియు జిల్లా కోశాధికారి జి. భాసకర్, అంగన్‌వాడి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.పద్మలు తెలిపారు. తొగుట ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో అంగన్‌వాడీలు దీక్షకు దిగగా వారికి మద్దతుగా సంఘీభావం తెలిపన అనంతరం వారు మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేసి కనీస వేతనాలు రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వివిధ శాఖలకు సంబంధించిన ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు నిరంకుశంగా అంగన్‌వాడి కేంద్రాల తాళాలు పగలగొట్టి అంగన్‌వాడి సమ్మెను విచ్ఛిన్నం చేసే కుట్రలు చేస్తున్నారని, ఇలాంటి సంఘటనలకు బాధ్యులైన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నిరంకుశ విధానాలను మానుకోకుంటే రాబోయే రోజుల్లో సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అంగన్‌వాడీలను పర్మినెంట్ చేసి వారి న్యాయపరమైన డిమాండ్‌లు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే విఆర్ఏ, గ్రామపంచాయతీ సెక్రటరీలను, కాంట్రాక్ట్



ఉద్యోగులను పర్మినెంట్ చేసి ఆర్టీసిన ప్రభుత్వంలో విలీనం చేశారని, అదేవిధంగా అంగన్‌వాడీ ఉద్యోగులను సైతం పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎస్. లక్ష్మి, ఉద్యోగులు అనిత, మాధవి, వసంత, వీణ, జ్యోతి, శ్యామల, స్వప్న, కనకలక్ష్మి, కవిత, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

---

# ఆర్టీసి అద్దె బస్సును దొంగిలించడానికి ప్రయత్నం

**డీజిల్ అయిపోవడంతో**

**మార్గమధ్యంలో వదిలి వెళ్లిన వైనం**

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 11, మనం న్యూస్ః సిద్దిపేట ఆర్టీసి డిపో పరిధిలోని అద్దె ఆర్టీసి బస్సును గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించడానికి ప్రయత్నించిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. అద్దె బస్సు యజమాని స్వామి తెలిపిన వివరాల ప్రకారం కొంత కాలం నుండి ఆర్టీసి డిపోలో తన అద్దె బస్సును అద్దెకు ఉంచగా ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో ట్రిప్పులు ముగించుకొని బస్సును సిద్దిపేట హౌజింగ్ బోర్డు కమాన్ వద్ద పార్క్ చేసి డ్రైవర్ ఇంటికి వెళ్లాడు. ఉదయం 6 గంటలకు వచ్చి చూసేసరికి బస్సు నిలిపి



ఉంచిన ప్రాంతంలో బస్సు కనిపించకపోయేసరికి ఆరా తీయగా బస్సు ను దొంగిలించడానికి ప్రయత్నించిన వ్యక్తి సిద్దిపేట నుండి వేములవాడ బస్టాండ్‌లో బస్సు నిలిపి అక్కడ ప్రయాణికులను ఎక్కించుకొని సిరి సిల్ల బస్‌స్టాప్‌లో కొంతమంది ప్రయాణికులను దించి మరికొంతమంది దిని ఎక్కించుకొని సిద్దిపేటకు వస్తు న్న మార్గమధ్యంలో డీజిల్ అయి పోవడంతో బస్సు వదిలినట్లు యజ మాని తెలిపాడు. బస్సును దొంగి లించకుండా ట్రిప్పులు నడపడం అర్థం కావడం లేదని, ఎంక్వైరీ చేసి తనకు న్యాయం చేయాలని బస్సు యజమాని కోరారు.

# అగ్రభాగాన సిద్దిపేట

### -అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు ఓరుస్తలేవు
### -15న బుల్లెట్ స్పీడ్‌తో సిద్దిపేటకు రైలు
### -సామూహిక భవనాలకు రూ.1 కోటి 20 లక్షలు




సిద్దిపేట, సెప్టెంబర్ 11, మనం న్యూస్ ప్రతినిధిః ఉద్యమమైనా, అభివృద్ధి అయినా సిద్దిపేట అగ్రస్థానంలో ఉందని మంత్రి హరీష్‌రావు అన్నారు. ఉద్యమ స్ఫూర్తినిచ్చిన ఈ గడ్డలో ప్రజల చైతన్యం, వారి గౌరవం సిద్దిపేట ప్రతిష్టను పెంచిందన్నారు. సిద్దిపేట ప్రజలు ఉద్యమంలో పాల్గొన్ననాడు, జైలుకు పోయిన నాడు కాంగ్రెస్, బీజేపివాళ్లు ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. క్యాంప్ కార్యాలయంలో పలు సామూహిక భవనాల మంజూరు పత్రాలను మంత్రి హరీష్‌రావు అందజేసి మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి అభివృద్ధి అంటే సిద్దిపేట, గజ్వేల్ ఏనా అని ప్రశ్నించారని, సిద్దిపేట ప్రాంతం ఉద్యమానికి ఊపిరి పోసిందని, సిద్దిపేటలో ఉద్యమం చేశాం కాబట్టే అభివృద్ధి చేసుకుంటామన్నారు. సిద్దిపేట ప్రజలు 60 ఏండ్లలో లేని అభివృద్ధి తొమ్మిదేండ్లలో ఎలా సాధ్యమైందని ప్రతిపక్షాలను నిలదీయాలన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఏవైతే కలలు కన్నామో వాటిని ప్రత్యేక రాష్ట్రంలో సాకారం చేసుకున్నామన్నారు. సిద్దిపేట అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయన్నారు. అనంతరం పద్మశాలి కులస్తులకు బట్టలు అమ్ముకునేందుకు వీలుగా 14 మోపెడ్ వాహనాలు అందజేసి మాట్లాడుతూ గ్లోబలైజేషన్‌లో భాగంగా ఉపాధి కోల్పోతున్న పద్మశాలి కులస్తులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందన్నారు. పద్మశాలి జాతిని కాపాడుకునేందుకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం 350 కోట్ల విలువైన చీరలను నేతన్నల నుండి కొని దసరా కానుకగా మహిళలకు అందజేస్తున్నామన్నారు. ప్రతి మగ్గానికి ప్రతి నెల రూ.3 వేల ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పద్మశాలీల అభివృద్ధికై తొమ్మిది నుండి పది పథకాలు తీసుకువచ్చిందన్నారు. ఇప్పటికే పద్మశాలి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 50 లక్షలు అందించడం జరిగిందని, నిర్మాణానికి అవసరమైతే మరిన్ని నిధులు కూడా అందిస్తామని హామీ ఇచ్చారు.



## ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

సిద్దిపేట, సెప్టెంబర్ 11, మనం న్యూస్ ప్రతినిధిః వివిధ ప్రాంతాల నుండి తమ వినతులను అందించడానికి ఫిర్యాదుదారులు ప్రజావాణి కార్యక్రమానికి వస్తారని, వాటిని తక్షణమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అధికారులకు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజా వినతులను, ఫిర్యాదులను స్వీకరించారు. భూ సంబంధిత, ఆసరా పింఛన్‌లు మొత్తం కలిసి 56 ఆర్జీలు వచ్చాయి. ప్రజావాణిలో ఆర్జీలను తీసుకోవడమే కాకుండా వాటిని పరిష్కరించి వారంలోగా రిపోర్ట్ తెలియజేయాలన్నారు. అధికారులందరూ విధిగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి తప్పక హాజరు కావాలని స్పష్టం చేశారు.

## ఆటోను ఢీ కొట్టిన కారు... ఇద్దరికి తీవ్ర గాయాలు

### సహాయక చర్యలు అందించిన డిసిసిబి ఛైర్మన్ దేవేందర్‌రెడ్డి



కొండపాక, సెప్టెంబర్ 11, మనం న్యూస్ః ఆటోను కారు ఢీ కొట్టడంతో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన కొండపాక మండలం దుద్దెడ శివారులో కలెక్టర్ కార్యాలయం సమీపంలో రాజీవ్ రహదారిపై సోమవారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే బందారం దర్గా నుండి సిద్దిపేట వైపు వెళ్తున్న ఆటోయు టర్న్ తీసుకుంటున్న క్రమంలో హైదరాబాద్ నుండి సిద్దిపేటకు వెళ్తున్న కారు అజాగ్రత్తగా అతివేగంగా వచ్చి ఢీ కొట్టింది. ఆటోలో ప్రయాణిస్తున్న బందారం దర్గా స్వీటీ (19), ఆమె తండ్రి రాములుకు గాయాలయ్యాయి. ఇదే సమయంలో హైదరాబాద్ నుండి సిద్దిపేట వెళ్తున్న డిసిసిబి ఛైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి సంఘటనను చూసి అంబులెన్స్‌లో పంపించే ఏర్పాటు చేశారు. 108 సిబ్బంది గణేష్, శ్రీనివాస్ ప్రథమ చికిత్స చేసి సిద్దిపేట ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. స్వీటీ అనే అమ్మాయి కళాశాలలో అడ్మిషన్ పొందం కోసం వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకున్నట్లు సమాచారం.

## వయోజనులైన ప్రతి ఒక్కరు ఓటుకు నమోదు చేసుకోవాలి

### తహసీల్దార్ చల్ల శ్రీనివాస్



కొండపాక, సెప్టెంబర్ 11, మనం న్యూస్ః 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని కొండపాక తహసీల్దార్ చల్ల శ్రీనివాస్ అన్నారు. సోమవారం కొండపాక మోడల్ స్కూల్, సత్యసాయి కళాశాల, జూనియర్ కళాశాలతోపాటు పలు విద్యా సంస్థల్లో ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైందన్నారు. ఈ సందర్భంగా 12 మందిని ఓటరుగా నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్‌లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఓటరు దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేయాలి

### రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్

సిద్దిపేట, సెప్టెంబర్ 11, మనం న్యూస్ ప్రతినిధిః ఎస్ఎస్ఆర్ – 2023లో భాగంగా నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణల కొరకు వచ్చిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి సంయుక్త ఎన్నికల అధికారులు, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలు లింగ నిష్పత్తి వారీగా దరఖాస్తు ఫారాలను పరిశీలించి ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, జిల్లా అదనపు కలెక్టర గరిమా అగ్రవాల్, ఆర్డీఓలు బన్సీలాల్, బెన్‌షాలు పాల్గొన్నారు.




## దాతల సేవలు అభినందనీయం



నంగునూరు, సెప్టెంబర్ 11, మనం న్యూస్ః ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థులకు దాతలు సేవలందించడం అభినందనీయమని సర్పంచ్ నారోజు విజయలక్ష్మి అన్నారు. సోమవారం మండల పరిధిలోని కొండంరాజ్‌పల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలోని 78 మంది విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన సెల్వని సతీష్‌కుమార్ సుమారు రూ.21 వేల విలువ చేసే స్పోర్ట్స్ దుస్తులు, ఐడి కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దాతలు అందిస్తున్న సేవలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్యా క్రీడా రంగాల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యురాలు ప్రియాంక, ఎస్ఎంసి ఛైర్మన్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి జీడిపల్లి రాంరెడ్డి పరామర్శ



తొగుట, సెప్టెంబర్ 11, మనం న్యూస్ః తొగుట మండలం వెంకట్రావుపేటకు చెందిన ఎంగలి లింగం ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆయనను మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పరామర్శించారు. ప్రమాదంలో లింగం కాలు విరిగిపోవడంతో సిద్దిపేటలోని శుశ్రుత ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని జీడిపల్లి రాంరెడ్డి ఆయనను పరామర్శించి మనోధైర్యం అందించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.